www.sakshieducation.com

This Question Paper contains 4 Printed Pages.

**16T(A)**

# MATHEMATICS, Paper - II

*(Telugu version)*

## Parts A and B

***Time : 2 hrs. 45 min.]*** ***[Maximum Marks : 40***

సూచనలు :

*1.* మీకివ్వబడిన **2** గం॥ **45** ని॥ ల సమయంలో **15** ని॥ ల సమయం ప్రశ్నపత్రం చదివి అవగాహన చేసుకోవడానికి కేటాయించబడినది.

*2.* మీకిచ్చిన జవాబు పత్రంలో ***Part- A*** కు చెందిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

*3.* ***Part-B*** కు చెందిన ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలో సూచించిన స్థలంలో రాసి ***Part- A*** కు చెందిన జవాబు పత్రానికి జతపరచండి.

*4.* ***Part- A*** లో మూడు సెక్షన్లు *I, II, III* ఉన్నాయి.

*5.* సెక్షన్ *III* లోని ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు *(internal choice)* కలదు.

---

## Part - A

***Time : 2 hours*** ***Marks : 35***

### SECTION - I

*(Marks : 7×1=7)*

సూచనలు :

*(i)* అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయండి.

*(ii)* ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.

**1.** "మొదటి 10 బేసి సంఖ్యల సగటు కూడా 10" అని ప్రత్యూష అన్నది. ఆమెతో నీవు ఏకీభవిస్తావా? నీ సమాధానాన్ని సమర్థింపుము.

**2.** వర్గీకృత దత్తాంశము యొక్క మధ్యగతము కనుగొనుటకు సూత్రము వ్రాసి దానిలోని అక్షరాలను వివరించండి.

**3.** వృత్త కేంద్రము నుండి 17 సెం.మీ. దూరంలోని బిందువు నుండి గీయబడిన స్పర్శరేఖ పొడవు 8 సెం.మీ. అయితే ఆ వృత్త వ్యాసార్ధము కనుగొనండి.



www.sakshieducation.com

www.sakshieducation.com

4. $\cos 3A = \sin 45°$ అయితే $\tan 2A$ విలువ కనుగొనండి.

5. శ్రీవాణి తూర్పువైపు 12 మీ. నడిచిన తర్వాత ఎడమవైపుకు తిరిగి 5 మీ. నడిచింది. మొదటి స్థానం నుండి ఇప్పటి స్థానానికి మధ్య దూరం ఎంత?

6. ఒక స్థంభం యొక్క ఎత్తు మరియు దాని నీడ పొడవు సమానమైన, ఆ సమయంలో సూర్యకిరణం భూమితో చేయు కోణం ఎంత?

7. మూడు నాణేల్ని ఒకేసారి ఎగురవేస్తే ఖచ్చితంగా రెండు బొమ్మలు వచ్చే సంభావ్యత ఎంత?

## SECTION - II

*(Marks : 6×2=12)*

సూచనలు :

(i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

(ii) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

8. $\cos(A - B) = \frac{\sqrt{3}}{2}$ మరియు $\sin(A + B) = \frac{\sqrt{3}}{2}$ అయితే A, B కోణాలు కనుగొనండి.

9. మొదటి 20 సహజ సంఖ్యల నుండి యాదృచ్ఛికంగా ఎంపిక చేసిన సంఖ్య సరి ప్రధాన సంఖ్య అయ్యే సంభావ్యత కనుగొనుము.

10. "$h$ మీ. ఎత్తు గల టవర్ పై నుండి టవర్‌కి ఒకే వైపున ఉన్న రెండు బిందువులు X, Y లు $\alpha$, $\beta$ నిమ్నకోణాలు ఏర్పరచినట్లు అనూష గమనించింది." ఈ సమాచారాన్ని పటరూపంలో చూపండి.

11. $\frac{2}{3}, \frac{4}{5}, \frac{1}{2}, \frac{3}{4}, \frac{6}{5}$ ల యొక్క మధ్యగతం కనుగొనండి.

12. స్థూపము మరియు శంఖువుల ఎత్తు, భూవ్యాసార్ధాలు ఒక గోళము యొక్క వ్యాసార్ధానికి సమానం అయితే వాని ఘనపరిమాణాల నిష్పత్తి కనుగొనండి.

13. $\Delta ABC$ లో, $\overline{PQ} \parallel \overline{BC}$ మరియు $AP = 3x - 19$, $PB = x - 5$, $AQ = x - 3$, $QC = 3$ cm అయితే $x$ విలువ కనుగొనండి.



www.sakshieducation.com

www.sakshieducation.com

## SECTION - III

*(Marks : 4×4=16)*

సూచనలు :

(i) క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.

(ii) ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు.

(iii) ప్రతి ప్రశ్నలో ఇవ్వబడిన రెండు సమస్యలలో ఏదేని ఒకదానిని ఎన్నుకొని సమాధానము రాయండి.

**14.** 5 సెం.మీ. వ్యాసము, 4 మి.మీ. మందము కల్గిన ఎన్ని వెండి నాణెములను కరిగించి 12 సెం.మీ. × 11 సెం.మీ. × 5 సెం.మీ. కొలతలు గల్గిన దీర్ఘ ఘనముగా మలచవచ్చును?

(లేదా)

ఒక ప్రాంతపు ఆదాయ వివరాలు ఇవ్వబడ్డాయి. వాని బాహుళకము కనుగొనండి.

| ఆదాయం (₹ రూ.లలో) | 1-200 | 201-400 | 401-600 | 601-800 | 801-1000 |
|---|---|---|---|---|---|
| కుటుంబాల సంఖ్య | 7 | 10 | 16 | 12 | 3 |

**15.** $\dfrac{\cos A}{1-\tan A}+\dfrac{\sin A}{1-\cot A}=\sin A+\cos A$ అని నిరూపించండి.

(లేదా)

$(\sec\theta-\tan\theta)^2=\dfrac{1-\sin\theta}{1+\sin\theta}$ అని చూపుము.

**16.** 50 మీ. ఎత్తు గల టవర్ పై నుండి నేహ ఇంకొక భవనము యొక్క పై భాగము, క్రింది భాగాల్ని గమనించినప్పుడు వాని నిమ్న కోణాలు వరుసగా 45° మరియు 60° ఉన్నట్లు గమనించింది. భవనము యొక్క ఎత్తును కనుగొనండి.

(లేదా)

52 పేకముక్కలు గల కట్ట నుండి ఒక ముక్కను యాదృచ్ఛికంగా ఎన్నుకుంటే దానిపై *(i)* ప్రధాన సంఖ్య; *(ii)* ముఖము కార్డు, వచ్చే సంభావ్యతలు కనుగొనండి.



www.sakshieducation.com

www.sakshieducation.com

**17.** 5 సెం.మీ. భుజము గల ఒక సమబాహు త్రిభుజము ΔXYZ ను నిర్మించి, దాని భుజాలలో ప్రతి భుజం కొలత $\frac{4}{5}$ ఉండునట్లు ΔXYZ కు సరూప త్రిభుజాన్ని నిర్మించండి.

(లేదా)

ఒక పాఠశాలలోని విద్యార్థుల యొక్క ఎత్తులు ఇవ్వబడ్డాయి. దానికి అవరోహణ సంచిత పౌనఃపున్య వక్రాన్ని గీచి దాని నుండి మధ్యగత ఎత్తును కనుగొనండి.

| ఎత్తు (సెం.మీ. లలో) | 90-100 | 100-110 | 110-120 | 120-130 | 130-140 | 140-150 |
|---|---|---|---|---|---|---|
| విద్యార్థుల సంఖ్య | 5 | 2 | 3 | 8 | 8 | 6 |

---



www.sakshieducation.com

www.sakshieducation.com